తిరుపతి వేంకటేశ్వర కవులు.

బంటుపల్లి కనకాచలశాస్త్రులు.

మొదటికూర్పు 500

శ్రీకాకుళం

శ్రీకృష్ణాముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

వెల [illegible]

PRINTED AT THE

Rama Krishna Printing Works

CHICACOLE

తొలిపలుకు.

శ్రీవేంకటేశ్వరశతగీతియను నీచిన్నిపొత్తము సతి భక్తిశ్రద్ధలతో నేమాత్రము స్వరజ్ఞానముఁగల స్త్రీ పురుషాదులకును సులభముగ బోధపడునట్లు వ్రాసితిని. ఇప్పటికాలమందుఁ గవులఁ నాదరించువా రల్పసంఖ్యాకులయినందున త్వరితగతిని ముద్రింపించుట కవకాశముఁ జాలక రెండువత్సరములీ పొత్తమొకమూల బండి నేటికి బూరజగ్రామనివాసులును, ధనాఢ్యులును వైశ్యకులసంజాతులును, నాకుఁబరమమిత్రులునునగు-

సీ. వయసునందున పిన్నవాఁడయ్యు బుద్ధిఁ
బెద్దవాఁడనియెడు పేరువడసి
ఆడితప్పుట యించుకంతయు నెఱుఁగక
న్యాయవాద యనెడు ఖ్యాతిఁగాంచి
అర్థిసంతతికి నత్యానందమునుగూర్చు
వితరణగుణుఁడని పేరునొంది
కవులభూసురులను గాయకులంగని
వినయంబుఁజూపుచు ఘనతఁజెంది

గీ. యపనినాఁ ము శెట్టి వంశాబ్ధిచంద్రు
డైన యుప్పలనరసింహ నూత్మనలర
భక్తవరులను సంతోషపరుపనెంచి
యచ్చువేయించెదీని సత్యాధికభక్తి.

గీ. ఇట్టిభక్తున కలవెంకటేశ్వరుండు
అవని నాయురారోగ్య వంశాభివృద్ధు
లొసగి, సిరులచే మిగుల వెలుగొందఁజేసి
కరుణతోడుత సర్వదా కాచుఁగాక.

పాఠకమహాశయు లెందఱి నెరసులం బాటింపక యీపరాత్పరుని నామసుధారసముం గ్రోలి తాము తరించి నన్నుఁదరింపఁజేయఁ గోరుచున్నవాఁడను.

ఇట్లు,

పురుషోత్తపురం. }
1—6—1931 }

సర్వసజ్జనవిధేయుఁడు,
గ్రంథకర్త.





తిరుపతి వెంకటేశ్వర శతగీతి.

గీ. శ్రీ తిరుపతిగిరినిలయ ప్రీతితోడ
నిన్నుఁగొనియాడఁబూనితి నేర్పుకొలది
తప్పులుండినఁ గాపాడు దయదలంచి
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 1

భక్తినీపైని ధరణిభవంబుతోడఁ
బుట్టవలెఁగాని బోధింప నెట్టులౌను
యెంతబోధించినను మూర్ఖుడెరుగఁగలడె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 2

రాముడనుచును శివుడంచు బ్రహ్మయనుచు
వేరువేరుగ భావించు భేదముంచి
సర్వమునునీవెయనడు పాషండుఁడిలను
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి 3

ఉదయమున బ్రహ్మ మధ్యాహ్నమునను శూలి
అరయవిష్ణువుసాయాహ్నమందుఁ నగుచు
మూడుమూర్తుల వెల్గొందు వాడవీవె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి 4

క్షందుననులేవు యుందున నుందువనుచుఁ
బలుకఁబడియొక వేఁడి పలుకుగాదె?
సర్వమయుడవు నిన్నెంచ సాధ్యమగునె?
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి! 5

పారమించుక సంసార సాగరమునఁ
గలదె? యోచింప నజ్ఞాని కానలేకఁ
నందులోఁగొట్టుకొనుచుండు ననుదినంబు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 6

ధనము హెచ్చుగఁ గలవాఁడు ధరణిలోనఁ
నదియె శాశ్వతమనుకొని యహరహంబు
దానిఁగాచుకయుండు నజ్ఞానియగుచు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 7

కోరలేదయ్యా ధనమును, కోరలేదు
కనక భూషణములు, గోరితినినయముగఁ
నీదుదర్శనమునుగాన నదియొసంగు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 8

అంయధనికుడు ధార్మికుడగుటయరుదు
ధనములేనట్టియాతఁడు దాతయగును

చిత్రములునీ మనసృష్టినిఁ జెప్పనగునె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 9

ధనముధాన్యంబు మణులు కాంచనములేల?
భూషణంబులు కాంతలు భూములేల?
ధరణిలోజ్ఞాని వీనిని సరకుఁగొనునె?
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 10

సౌధముననున్న బంధుల సరసనున్న
సంద్రమునదాగియుండిన నింద్రుడైన
కష్టసుఖములురాకున్నె కదిసిచూడ
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 11

గుడిసెనుండినపాంథుడై నడచుచున్న
ధనికుడైనను మరియు నిర్ధనుడైన
నీకుభేదంబుకలదెయో నిరుపమాంగ
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 12

సర్వమును నీవెయనుచును నుర్వియందు
జ్ఞానియగువాడు నిన్నెప్డు సంస్తుతించు
అజ్ఞుడెవ్వడైన నీశక్తినరయగలడె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 13

యింద్రజాలక పెద్దవంచెంచవచ్చు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 22
పాపివీడని నన్నెంచి పరమపురుష
బ్రోవకుండిన నదిచెల్లబోదుసుమ్ము
అదియెనీయూహయైనచో నవనినీకు
పాపనాశనుడనుపేరు పాడిగాదు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 23
కన్నులకుఁ గానబడవయ్య కన్నతండ్రి
మాటిమాటికి నిన్వేఁడ మరియొకింత
మెట్టుగలెడికొండల నెక్కదేమొ
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి! 24
నిందయేజేసి నీపదారవిందములకు
వందనముసేయుకొండెడి వాఁడుఁగలడె
నిందితునకైన ధరణినినిందితునకు
నైననొకరీతిఁజూడవే యఘవినాశ
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 25
తండ్రివనినిన్ను వేడిన దయయొకింత
చూపరాదయ్య కష్టముల్ బాపరాద

నీదుపనికాదె యయ్యది నీతికాదె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 26

ఔర! జీవులసృష్టించి బీరకాయ
పీచువలెఁ జిక్కువిడరాని పెక్కుబంధ
నముల మరలదగుల్చుట న్యాయముగాఁదు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 27

భక్తిచేతనో లేక కాపట్యముననో
నిన్ను శరణనివేడిన మున్నువారి
నాదరించుటనీకది న్యాయమగును
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 28

నీవెసృష్టించి మరలను నీవెవారి
బాధసేయంగఁ జూతువే పాపనాశ!
చెట్టుకాయలు బరువౌనె చెట్టునకును
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి 29

తప్పుఁజేసినదిద్దుట తగవుగాని
ముప్పులంబెట్టఁజూచుట యొప్పెనీకు?
నీవెరుంగనిన్యాయ మింకేమికలదు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 30

సాధనముచేత జ్ఞానము బోధఁజేసి
ప్రజలగాపాడుటయెనీకుఁ బాడిగాని
వారిబాధింపనీకున్న పక్షమేది?
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 31
వినుతులొనరింతు కరుణించు వేడ్కతోడ
భజనఁజేసెదనాదగు భవముఁబాపు
మమరసేవిత! కీర్తింతు ననవరతము
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 32
మమ్ముకృపఁజూచి నీదువరమ్ములిమ్ము
సర్వజనరక్ష బిరుదమ్ము సార్థకమ్ము
గాగసమయము వేవేగఁ గావరమ్ము
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 33
లలిత మృదుపాదపద్మమ్ములకును మొక్కి
నిన్నుభజయింతునాదగు నేర్పుకొలది
అఘములఁబాపి కావుము మహరహంబు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 34
గుణముసారించి యలనాడు గోర్కెమెరయ
క్రూరదానవిఁదాటకిఁ గూల్చి, మునుల

ప్రోచినట్టుల మాపాపపుంజములను
పారఁద్రోలి యుమమ్ముఁ గాపాడరమ్మ
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి; 35
సద్గుణాకర! నన్బ్రోవ జాలమేల
యెంత వేడిన కరుణించ వేమిసేతు;
నింతనిర్దయ మూనుట దేమినీతి;
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 36
కీర్తిగడియింది దిశలవిస్ఫూర్తిఁజేయ
వలయుననిన దీనులబ్రోవ వలయునట్టి
దీనజనసమూహంబున నేనొకండ
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 37
వెంకటరమణయనుచును వేడ్కఁగోడ
నిన్నునొకసారి స్మరియింప నెన్నరాని
సుఖములనుబొందడెవ్వఁడు? చోద్యముగను
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 38
కలుషవిధ్వంస! సద్గుణగణధురీణ!
ఆర్తరక్షక! విశ్వేశ! యఘవినాశ!
భక్తపరిపోష! శ్రీతిరుపతిగిరీశ!

విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 39
జీవకోటినిధరణిలో సృష్టిఁజేసి
నీవెమరణంబుఁ గల్పించుటేమినీతి
నాటనేసినవృక్షంబు నరకునెవఁడు?
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 40
బహుళముగజీవరాసుల వసుధలోన
సృష్టియొనరించి పోషింప కష్టమేల?
తొలుతసృష్టినె తగ్గింపఁ దలపరాదె?
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 41
హరిహరీ! యెంతఘోరమీ యవనిలోనఁ
గనుపునిండుగఁగూడును గలుగువారు
పైనసూశరపలోబడి సతముదరిద్ర్య
మంచుఁరేగాని నిర్దలప గాత్మలోన
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 42
నీవుగాకున్న నెవరు నన్బ్రోవగలరు
ఓదయానిధి! నాకిక నుర్విలోన
భవములేకున్నఁగానాడఁ బ్రస్తుతింతు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 43

ఆలియంచును సుతులంచు ఘనవరణము

నాశఁగల్పించి మోహవారాశిలోన

నన్నుఁబడఁద్రోసి యుంచుట న్యాయమయ్య

విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 44

కలిమియేటికి? యద్దానిఁ గాచుకొనుచుఁ

బరితపించుటకంటెను పరిగనాకు

ధరణిలోపల మోక్షసాధనమె కలిమి

విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 45

పుట్టినప్పుడుఁ నొకనూలిపోగుఁనైన

నెట్లుతేలెడొయట్టులే యీల్గువేళఁ

నొక్కకాసైనఁ గొనిపోవడొక్కడైన

విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 46

ఆలిపుత్రులుబంధువు లాదిగాను

నెందరున్నను మృత్యువుఁ జెందకుండఁ

గావఁగలరొక్కొ యెపుడైన జీవికిలను

విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 47

ధనముఁగలవారిచెంతను దాస్యవృత్తి

మనుటకంటెలు నిశ్చలమనసుతోడ

పిన్నధ్యానించుమనాతని కెష్ణదైవ
వలతికల్గునె యుసురు లున్నంతవరకు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 48
కట్టడోగిరమొకనికిణ్ బెట్టవేదు
మేకైనునొకకాసు నీయలేను
అగునెజన్మసార్థక మవనిలోన
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 49
క్రిందుమీఱుచుఁ గానకఁ గొలిచుచుఁ
సాధులను విప్రవరులను బాధసేయు
వారిదండించి నీకున్న విజ్ఞఁజూపు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 50
బాల్యమునుగాంత యౌవ్వనావస్థచే
నిదురచేసెను, జీవనియతికొరకు
నాయువంతయు వ్యర్థమై యరుగుచుండ
నెపుడుభజియింతు జీవి నిన్నిలను చెపుమ
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 51
ధనము, భూషలు, నాలి, యౌవ్వనము, సుతులు
బంధుజనములు, మిత్రులు, వసుధలోన

సత్యములనియెంచునాతఁడు జనుఁడుగాఁడె?
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 52

మాయనాపయిఁగప్పక మాయకుఁడను
సత్ప్రథంబునుఁజూపుమో సదయహృదయ!
తప్పుదారులనడిపింపఁ దగవుఁగాదు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 53

జారులును, చోరులును, దురాచారులరయ
దారిగుబోతులు, ప్రబలిరీ ధరణిలోన
భక్తజనులకుఁ దావుఁగప్పట్టబోదు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 54

ఉదరపోషణకొరకు నీయున్కిలోనఁ
గపటదాసులు ప్రబలిరీ కాలమునను
ఘనులనెన్నంగఁ నవశమై కాఁబడిరొ
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 55

న్యాయమనునది యడపులకరిగెనేమొ!
అందరిని యాశ్రయించె నన్యాయమకట!
మెరిగియెరుగనియటులుంటి వేమిచెపుమ!
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 56

నూటికొక్కఁడో కోక నిన్నూటికొకఁడో
భక్తుఁడుండుట యరుదయ్యె పరమపురుష
యెంతమార్పయ్యెఁ గలియుగమింతలోనె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 57

మనవివినుమయ్య రావయ్య కనికరమున
బ్రోవుమోయయ్య మాపాప పుంజములను
నుస్నఁగాఁ జేయవేవయ్య? సుగుణరాయ!
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 58

శరణుశరణంటి నాదగు చరితములను
బాపుమంటిని నగుమోము జూపుమంటి
నదియెచాలంటి నీసేవ యమృతమంటి
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 59

నీవెదిక్కంటి దీనుఁడఁ గావుమంటిఁ
నిరతజేజేల గొల్వక నిలుపునిన్నె
నమ్మియుంటినినామాట నమ్ముమంటి
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 60

దైవములుపెక్కుగలవొక్కొ? ధరణిలోన
నామభేదంబుచేత సనాతనంబు

సత్యమార్గయ లేకను సంశయింతురి
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 61
నిరతముగనిన్ను భజియించి నెగడుచుండు
సన్మునీందులకైన నశక్యమైన
నీదునిజరూపదర్శన మీడ్ధరెత్రి
బాపచేతస్కులకుఁజూడఁ బ్రాప్తమగునె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 62
ఆదిమధ్యాంతములులేని యచలుడవును
నామరూపంబులునులేని నాథుడవును
నయినసనినున్ జ్ఞలేగతి నరయగలరు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 63
సంగరంబున రాక్షససమితినెల్లఁ
గూల్చిమునులను వేల్పులఁ గోర్కెమెరయఁ
బ్రోచియుండిన శ్రీరామమూర్తివీవె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 64
ముదిమిచేతను నొకమూల మూల్గునపుడు
నినుదలంచగలేనేమొ యనుచునిపుడె
భజనజేయుచునున్నాడఁ భక్తిమెరయ

విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 65
కఫము వాతము పైత్యరోగములచేత
బాధపడువేళ దలతునో బాధవేళ
దలపలేనేమొ యిప్పుడెనిన్గొలుచుచుంటి
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 66
దుష్కృతంబులఁ గానరావి దుష్టజనము
నిన్నుఁదలపెట్ట జూచునే? యెన్నడైన
నెలకలెద్దాకువలయునే పొలముచింత
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 67
ఆలికోడనుపోరాట నూడియాడి
విసిగివేసారి పొట్టకై వేసమూను
కపటదాసులుయెందరో కలరుధరణి
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 68
కామక్రోధాది శత్రువర్గమునుద్రుంచి
వరలుభక్తులు గలరిల నరుదుగాను
లేకయుండినినిలచునే లోకమిటుల
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 69
కలియుగంబున స్మరణచేఁ గలుగుముక్తి

యనెడునార్యోక్తిఁ దలపెట్టి యనుదినంబు
నిన్ను భజయించుచున్నాఁడఁ గన్నతండ్రి
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 70
మాలవాఁడెవఁడో యెరుగంగఁజాలలేక
పంచముని దూరముగనుండ వలయునంచు
శాసనముఁజేసి ముట్టగ సంశయింతువి
పంచమునియందు నీవువర్తించలేదో?
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 71
స్వమతకర్మనుమానుక వరలువాఁడు
కర్మచండాలుఁడనదగు గానవాని
కంటె పంచముఁడెంతయు ఘనుఁడుఁగాఁడె?
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 72
నేనుయనువాఁడెవఁడో? యీనేలయందు
నాదియను వస్తువెయ్యదో? వేదవిదులు
నైనఁజెప్పఁగనేర్తురే యఘవినాశ
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 73
కనులుగల్గియునేమియుఁ గానలేక
తెలివిగల్గియునిసుమంతఁ దెలియలేక

మసలుచున్నారు మనుజులీ వసుధలోన
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తీ; 74
జననమందినయందుకు సఫలమేమొ
తెలియలేకను వేనవేల్గలరు ధరణిఁ
నట్టివారికి గతియేమి యఘవిదూర?
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 75
తన్నుగనినట్టితల్లియుఁ దండ్రిచనిన
నదియెతాఁప్రాణమునుగొని యవనిలోన
తనువున స్థిరమనుచును దలచరేమొ?
ఇంతకంటెను యజ్ఞానమింకఁగలదె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 76
కర్మవశమునఁ గలిగిన కష్టసుఖము
లనుభవింపకతప్పునే యజునకైన
శ్రీశుకైనను నలపార్వతీశుకైన
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 77
కామక్రోధాది శత్రుషట్కమునుద్రుంచి
యీషణంబులమూడింటి నేవగించి
నిను భజించినయాతడే మనుజుడగును

విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 78
భక్తవరులనుగాపాడు వాడనంచు
కష్టములఁ బాపఁజాలిన ఘనుఁడవనుచు
వేడుకొంటిని నీవునా వేల్పవనుచు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 79
ఎటుల సుఖియింపఁజేతువో యిలను నన్ను
భారమంతయు నీపయి వైచినాఁడ
నిద్దినీకొక భారమం చెంచబోను
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 80
ఓయి శ్రీవెంకటేశ్వరా! ఓయిదేవ!
యనుచు నేఁబిల్చునపుడు నీ వాదరమున
భయము లేదను నీమారు పలుకువాఁడు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 81
అరయరోగికి నీనామ మౌషధంబు
ఆయురారోగ్య మభివృద్ధి దాయకంబు
కమనమూల్యంబు పరమసౌఖ్యప్రదంబు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 82
బ్రతికియుండినయన్నాళ్ళు వాసుదేవ

నన్నుఁగరుణించి సతమునిన్ సన్నుతించు
నటులొనర్చుము ధరణినాకదియె చాలు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 83
వజ్రమునుగోయ వజ్రమే వసుధనగును
అటులె నీమాయఁదొలగింప నార్యవినుత
నీదునామంబుగాక యింకేదినగును
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 84
పచ్చవిల్తుని గల్పి సజ్జనుండ
విత్తమిడి నీకుసంతోష పెట్టుటరయ
గడలికష్టునొసంగెను కరణిగాదె
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 85
అమరులను పిడికెడుసగ నాకుచేలు
నతులమోదంబుతోడ నీవాదరించి
సిరియుసంపదలొసగి రక్షింపలేదె?
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 86
సర్వమునుసృష్టియొనరించి యుర్విలోన
మాకునీవీయ మేమేమి నీకొసంగ
గలము యీయగలము నమస్కారమొకటె

విమలసత్కీర్తి వేంకటరమణమూర్తి 87
కేశవా! నీదుచరితంబు కీర్తనీయ
మంబుధిసమంబు భక్తకర్ణామృతంబు
జగతినరయంగ నిహపరసాధనంబు
విమలసత్కీర్తి వెంకటరమణమూర్తి 88
శరణునారాయణాయని సన్నుతింపఁ
గరుణఁజూపకయున్న నీ ఘనతయేది?
గానిందబడకను నన్గావుమయ్య
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి; 89
మాధవా! నిన్నుధ్యానించు మానవుండు
యిహపరంబుల సౌఖ్యంబు లెనయుచున్న
వానిధ్యానంబు వ్యర్థమా వ్యసనముగను
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 90
భజతుగోవిందయనినన్ను బల్కిస్తుతించ
నట్టివానిది జన్మమే యవనిలోనఁ
గుక్కలుందిరుగకున్నవే కూటికొరకు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 91
తప్పుఁజేసెను యిటులెంచు దండనమును

సయుజూచిన నరులేమి చేయగలరు
తెప్పుకార్యము సృష్టింపఁ దప్పుగాదె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 92

ఒప్పులేస్సృష్టిఁజేసినఁ దప్పులింకఁ
నుర్వ్విలోనలనేరీతి నుండనగును
అప్పుడుభయత్రి క్షేమకరమ్ముకాదె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 93

ప్రకృతియనునది సృష్టించి వికృతిమరల
నేలసృజయించినాడవో యెరుకవడదు
ప్రకృతిలో నుండు సంతోషపడుట లేదె
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 94

సృష్టిఁజేసెడు నరి సురజ్యేష్ఠుఁడనఁగి
అరయఁబోషించు వేళ శ్రీధరుఁడవనఁగ
ధ్వంసమొనరింపఁ గాలకంధరుఁడవనఁగ
వెలయుత్రియనాధుఁడీతని వినుతిఁజేతు
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 95

ధరణిరంగస్థలంబుఁగా దగనొనర్చి
మాయనవనికయట్టుల మార్చిమార్చి

సూత్రధారుడవీవయి చోద్యముగను
నంతమేలేని నాటకంబాడుచుండు
వెంతఘనుడవు నిన్నెంచ నెవరితరము
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి! 96

కష్టసు[illegible]ఁ గలుగును కర్మచేతఁ
గర్మ[illegible]ముగాఁజేయ కరుణతోడ
భవము[illegible]డఁ జేయుము బ్రస్తుతింతు
విమలస[illegible]ర్తి వెంకటరమణమూర్తి 97

జగతిలో [illegible]ర్థపరతను సర్వజనుల
మెప్పు[illegible]గఁ దీనినిఁ జెప్పలేదు
కేవల[illegible]డనీ కృపను నేనుఁ
జెప్పినాడను [illegible] మెప్పునొంద
విమలసత్కీ[illegible] వెంకటరమణమూర్తి! 98

ఈవుగలుగునం[illegible]వరకు నీశతకము
యిలను వెలసియు[illegible] దీనిఁబఠించువార
లిహపరసుఖంబుల[illegible]ందగ నెలమిఁజేసి
సార్థకముఁజేయుమయ్యా నాజన్మమిలను
విమలసత్కీర్తి! వెంకటరమణమూర్తి 99

పంకజాక్ష! నీకృపచేత బంకుపల్లె
వంశవారాశి నుదయించి వరలునరసిం
బరగఁ గనకాచలాఖ్యుండు ఖ్యాతి నొంద
జెప్పి నీకిచ్చె నంకితం బవ్యగాను
విమలసత్కీర్తి! వెంకటరమణ[illegible]

— సంపూర్ణం —



12975